తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
24 సెప్టెంబర్ 2025
పేజీలు : 12
Follow :

## ఇందిరమ్మ ఇండ్లతో..
# పేదల జీవితాల్లో వెలుగులు

- ప్రతివారం వెంట వెంటనే బిల్లులు చెల్లించాలి
- రాష్ట్ర కార్మిక, ఉపాధి,గనుల శాఖ మంత్రి మంత్రి గడ్డంవివేక్ వెంకటస్వామి





**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా మంగళవారం రోజు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డు అంబేద్కర్ నగర్, సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారిని సన్మానించారు. ఎన్సాన్పల్లిలో లబ్ధిదారులతో కలిసి సహ భక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఇతర అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ముఖంలో ఆనందం చూసి సంతోషం వేస్తుం దన్నారు. పారదర్శకంగా పేదలలో నిరుపేదలను ఇందిరమ్మ లబ్ధిదారులుగా ఎంపిక చేసామని తెలిపారు. 37వ వార్డులో 78 ఇండ్లు, ఎంసాన్ పల్లిలో 127 ఇండ్లు మంజూరు చేశామని సిద్దిపేటలో లబ్ధిదారులు బెస్ట్ క్వాలిటీగా ఇళ్లను నిర్మించుకుంటున్నార న్నారు. మరింత వేగంగా ఇండ్లను నిర్మించుకోవాలని అధికారులు నిరంతరం పర్యవేక్షించి జిల్లాను ముందువరసలో ఉంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎక్కడ కూడా ఆపడం లేదని ఆటోమేటిక్గా డబ్బులు లబ్దిదారుల అకౌంట్‌లో వేస్తున్నామన్నారు. 600 స్క్వేర్ ఫీట్లలోపు మాత్రమే ఇండ్లను నిర్మించుకోవాలని ఎక్కువ స్థలంలో నిర్మించుకుంటే బిల్లులు రావని బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మరొక లక్ష, స్లాబు వేసుకున్న తర్వాత రెండు లక్షలు, చివరిగా మరో లక్ష రూపాయలు వేయడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి సారథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్స్ నిర్మాణం, ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు ఆరోగ్యశ్రీ పథకం కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### సీపీ అనురాధ



**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ)నుండి (ఫ్), 22 (2) (ఏ), ( బి), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 25-09-2025 ఉదయం 6:00 నుండి 10-10-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని సీపీ అనురాధ తెలిపారు కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 25-09-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 10-10-2025 ఉదయం 6 గంటల వరకుఆమలులోవుంటుందన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి.బి (ఏ), 45డి. బి (ఏ), 65డి బి (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, రెగ్యులేషన్ కంట్రోల్ రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పై నిబం ధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి.ఎన్ ఎస్ సెక్షన్ 70 (ఏ) 70( బి) 70 (సి) 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పిడుగుపాటుకు మేకలు మృతి

### కన్నీటి పర్యంతమైన మేకల కాపరి

**నంగునూర్, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
నంగునూరు మండలంలోని సంతోష్ నగర్ గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తోడు పిడుగు పాటు కారణంగా రైతు ఎర్రదిండ్ల సాయిలు చెందిన ఏడుగుల మేకలు మృతి చెందాయి. ఈ ఘటన రైతు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎంతో కష్టపడి పెంచుకున్న తన మేకలను మేత కోసం పొలంలోకి తోలుకెళ్లారు. ఈ క్రమంలో,ఆకస్మాత్తుగా భారీ వర్షం, ఉరుములు, మెరుపులతో కూడిన వాతా వరణం, పిడుగు పడటంతో అక్కడికక్కడే ఏడు మేకలు మృతి చెందాయి. రైతు, కుటుంబ సభ్యులు మృతి చెందిన మేకల వద్ద కూర్చుని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. జీవనోపాధి కోల్పోయిన ఆ కుటుంబం దుఃఖంలో మునిగి పోయింది. ఈ కష్ట సమయంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.



## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

- జోగులాంబ జోన్- 7 డిఐజి చౌహాన్




**మక్తల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**
నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని జోగులాంబ జోన్- 7 డిఐజి చౌహాన్ అన్నారు. మంగళవారం జోగులాంబ జోన్గ - 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ నర్వ, మాగనూరు, మక్తల్ పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి చౌహాన్ కి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబంధితో కలిసి మొక్కలు నాటారు. పోలీసు స్టేషన్లోని సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వ హణ, పోలీస్ స్టేషన్ *మిగతా 9లో..*

## స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి

### బిఆర్ఎస్ నాయకులకు మాజీ మంత్రి హరీష్ రావు హామీ



**సంగారెడ్డి, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మునిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తో కలిసి హైదరాబాదులో మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు. ఈ సందర్భంగా మునిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని సూచించారు. నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని గెలుపుకు ప్రయత్నించాలని తెలిపారు. ఆందోల్ నియోజకవర్గం లోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులను గెలిపించుకోవడానికి ఇప్పటి నుంచే ఓటర్ల దగ్గరకు వెళ్లి బిఆర్ఎస్ హయంలో మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు *మిగతా 2లో..*



# శరీర దారుఢ్యానికి క్రీడలు దోహద పడతాయి

- ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులను అభినందించిన రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(జనం సాక్షి):** క్రీడలుశరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదప డుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు.నారాయణ పేటలోని కేశవ్ మాస్టర్ కరాటే అకాడమీ ఇంట ర్నేషనల్‌కు చెందిన కరాటే విద్యార్థులు ముంబై భీమండిలోని పద్మ శాలి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కరాటే టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఐదుగురు మొదటి బహుమతి పొందారు. ఇందులో కరాటే విద్యార్థులు రాకేష్, ఆరాధ్య, భాను,శివశంకర్, భవనేష్ లు బహుమతులు సాధించారు.పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులను మంగళవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నారాయ ణపేటలో అభినందించి మెడల్స్, సర్టిఫికెట్లను బహూకరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు.కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను, కరాటే మాస్టర్ అశోక్‌లను రాజ్ కుమార్ రెడ్డి అభినందించారు. క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించి నారాయణపేటకు మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకురా వాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద్, శ్రీదేవి, కరాటే విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డిడిఎమ్ఎస్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని దుర్గాబాయి దేశ్ ముక్ మహిళా సభ షార్ట్ టర్మ్ ఒకేషనల్ కోర్సెస్ యాజమాన్యం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆయేషా సిద్ధిఖా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎస్‌టివిసి, పిఎమ్‌సి చైర్పర్సన్ బందారి రాణి హాజరైనారు. తెలంగాణ సంస్కృతిలో భాగంగా అనాదిగా వస్తు న్న బతుకమ్మ పండుగ వేడుకలను యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తుల లో,రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆనందోత్స వాలతో పాటలు పాడుతూ ఉపాధ్యాయునులతో, విద్యార్థులు కలిసి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలను కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బందారి రాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళా గౌరవానికి ప్రతీక అని అన్నారు, పూలతో చేసే ఈ ఉత్సవం ప్రకృతి పట్ల మనకున్న అనుబంధాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఈ వేడుకల ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా కళాశాల యాజమాన్యం తరపున అందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ మేనేజర్ ఉషారాణి, శ్రీవాణి, ఎస్తేరురాణి, మానస, షబాన, నాగమణి తో పాటు హైదరాబాద్ ఎస్‌టివిసి, పిఎమ్‌సి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



# పార్టీ పటిష్టతే ధ్యేయంగా పని చేస్తా

## సన్మాన సభలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో బిజెపి పటిష్టం చేయడమే ధ్యేయంగా పని చేస్తానని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి వెంకట శ్యామ్ సుందర్ గౌడ్ అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మితో పాటు జిల్లా కార్యదర్శి సుజాత కృష్ణ ను మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం పథకాలు తీసుకు వెళతామని అన్నారు. దేశం బిజెపి,ప్రధాని నరేంద్రమోడీ నాయక త్వంలోనే అభివృద్ధి సుస్థిరత ఉంటుందని అన్నారు.అందుకోసం పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామ న్నారు. తమకు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి,కార్యదర్శి పదవి దక్కడనికి కృషి చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, ఎంపి.డి కె.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ, రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ వారిని సన్మానించి మాట్లాడుతు పార్టీని మరింత గా మహిళల్లో కి చొచ్చుకు పోయేలా కృషి చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహిళల మద్దతు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా,పట్టణ నాయకులు లలితా వెంకట్ రెడ్డి, వేంకటేశ్వమ్మ,యాదమ్మ, మండల బిజెపి అధ్యక్షులు జ్యోతిసాయిబన్న,సుజాత,నాయకులు కృష్ణ,వెంకట శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొన్నారు.



# గాయత్రీ దేవిగా బంగారు మైసమ్మ దర్శనం



**జడ్చర్ల, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జడ్చర్ల పట్టణంలో వైభవంగా జరుగుతున్నాయి. 2వ రోజు మంగళవారం అమ్మవార్లు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత అఖండ తేజోమయి అయిన వేదమాత శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి అభిషేకం, అష్టోత్తరాలు, నీరాజనా మంత్రపుష్పాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్ గౌతమి ప్రియాంక దంపతులు, గుండు చంద్రశేఖర్, భక్తులు గజగౌని రమేష్ గౌడ్ సుప్రియ దంపతులు, రమాదేవి, మానస, రుత్విక, పావని, ఉమావతి, భక్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి

చేసిన అభివృద్ధి పనులను వివరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో గ్రూపుల లొల్లి లేకుండా ఒకరికొకరు సమాచారం ఇచ్చుకుంటూ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. నా సహకారం ఎప్పటికీ ఉంటుందని సమస్యలు ఏమైనా ఉంటే మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తో కలిసి తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు సూచించారు. హరీష్ రావును కలిసిన వారిలో మునిపల్లి మండల తాజా మాజీ ఎంపీపీ గౌడిగామా శైలజ శివశంకర్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశికుమార్, మండల యువత అధ్యక్షులు ఆనంద్ రావు, పెదలోడి మాజీ ఎంపీటీసీ వెంకటేశం, చిన్న చెల్మెడ తాజా మాజీ ఉపసర్పంచ్ దత్తు గౌడ్, మండల నాయకులు విఠల్, గార్లపల్లి శంకరయ్య , చీలపల్లి నాగేష్, బొడిశెట్టిపల్లి పాండు, పిల్లోడి ధనరాజ్ గౌడ్, ప్రభు గౌడ్, తాటిపల్లి సుధాకర్ రెడ్డి, రవి, సంచుల ప్రసాద్ ,పెద్దలోడి గ్రామ శాఖ అధ్యక్షులు మొగులయ్య, గార్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఈశ్వరప్ప ఉన్నారు.

# మండప నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

– ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ

**ఉర్కొండ సెప్టెంబర్ 23, (జనం సాక్షి)** దుర్గామాత మండపాల దగ్గర నిర్వాహకులు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై కృష్ణ దేవ తెలియజేశారు. మండలంలోని దుర్గా మాత మండపాలు నిర్వహించే వారు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని, మండపలకు వాడే విద్యుత్తును సంబంధిత అధికారుల సమక్షం లో తీసుకోవాలని, రాత్రిపూట మండపాల దగ్గర నిర్వహించే బతుకమ్మ, కోలాటం, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే దగ్గర ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సందర్భంగా తెలియజేశారు.




# మహబూబ్ నగర్‌లో రెచ్చిపోయిన మాజీ కౌన్సిలర్

**మున్సిపల్ కమిషనర్‌ను బండ బూతులు తిట్టిన మాజీ కౌన్సిలర్**

**మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి వీరంగం**

**మాజీ కౌన్సిలర్ మాటలకు ఖంగుతిన్న కమిషనర్**

**మాజీ కౌన్సిలర్‌పై వన్ టౌన్ పోలీసులకు కమిషనర్ ఫిర్యాదు**

**మాజీ కౌన్సిలర్‌పై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం... కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 23(జనం సాక్షి):** మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డిపై...ఓ మాజీ కౌన్సిలర్ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. 7వ వార్డు మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి తీవ్ర పదజాలంతో తిట్టడం ఇప్పుడు పట్టణంలో చర్చనీయంశగా మారాయి.

మాజీ కౌన్సిలర్ మాటలకు ఒక్కసారిగా ఖంగు తిన్న కమిషనర్ ప్రవీణ్ కుమార్ ఆ తర్వాత మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అతనిపై ఫిర్యాదు చేశారు. విధి నిర్వ హణలో ఉన్న కమిషనర్‌పై... మాజీ కౌన్సిలర్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై పలు ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ...అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తాం



- కార్పొరేటర్ పుష్ప

**అమీన్పూర్, సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుం టామని కార్పొరేటర్ పుష్ప పేర్కొన్నారు.

మంగళ వారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువు వద్ద కుంగిన కట్టకు రూ.16 లక్షల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆమె గ్రామంలో పర్యటించారు. గతంలో కాలువ కుంగిపోయిన విషయం కార్పొరేటర్ దృష్టికి తీసుకు రావడంతో అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించమని తెలిపారు. ఇంజనీరింగ్ ఏఈ దివ్య, నాయకులు శ్రీను కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకతో వచ్చే హృద్రోగాలను, శస్త్రచికిత్స ద్వారా కొత్త జీవితం ఇవ్వవచ్చు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 23 జనం సాక్షి**

పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి, సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమా వేశ మందిరంలో సత్య సాయి హాస్పిటల్స్ (సిద్దిపేట జిల్లా) సహకారంతో ఆర్‌బిఎస్‌కే వైద్యాధి, కారుల ద్వారా గుర్తించిన కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ (పుట్టుకతో వచ్చే హృద్రోగ సమస్యలు)పై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్.బి.ఎస్. కె సిబ్బంది హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకో వాలని సూచించారు. తల్లిదండ్రులు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పకుం డా వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 36 మంది



పిల్లలకు హృద్రోగ పరీక్షలు నిర్వహించగా, వారిలో 15 మందికి హృదయ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి త్వరలోనే సిద్ధిపేట జిల్లా సత్యసాయి హాస్పిటల్లో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సత్యసాయి ఆసుపత్రి హృద్రోగ వదిద్యుడు డా. జగన్నాథ శర్మ మాట్లాడుతూ కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ అనేది పిల్లలు పుట్టినప్పటి నుంచే హృదయంలో ఉండే నిర్మాణ లోపం వల్ల వస్తుందని, ఇది హృదయంలోని రక్తనాళాలు, వాల్వులు లేదా గోడలలో ఉండే లోపాల వల్ల రక్తప్రసరణ సక్రమంగా జరగకపోవడం వలన ఉత్పన్నమవుతుందనీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీనివాసులు,జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా తరగతులు

**ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**విద్యా అధికారులు ఆదేశాలను పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలు**

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**



**మక్తల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**

ఇష్టారాజ్యంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. మఖ్తల్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో నిబం ధనలకు వ్యతిరేకంగా పాఠశాలలకు సెలవులు ఉన్నప్పటికీ తరగతి బోధనతో నిర్వహిస్తున్న పాఠశా లను ఎబివిపి నాయకులు సందర్శిం చారు. అనంతరం పాఠశాల నిర్వహణ వలన విద్యార్థులకు అధిక ఒత్తిడికి గురి అవుతారనే ఉదేశ్యం తో అలాగే విద్యా శాఖ నిబంధనలు ఉల్లంఘించడం పై ఎబివిపి నాయకులు ప్రైవేట్ పాఠశాలల పై మండిపడ్డారు. మండల విద్యాధికారి అధికారికంగా ప్రవైట్ పాఠశాల లకు సూచన చేసినప్పటికీ కూడా వారి ఇష్టారాజ్యంగా అధిక తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాది .కారులను డిమాండ్ చేశారు. ఎబివిపి సభ్యులు పాల్గొన్నారు.

## కండరాల క్షీణతతో మృతి చెందిన దివ్యాంగుని కుటుంబానికి బియ్యం అందజేత



**నంగునూరు, సెప్టెంబర్ 23( జనం సాక్షి) :** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలయ చెరువు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పెద్దమ్మల రమేష్ వయసు (43) కండరాల క్షీణతతో బాధపడుతున్న దివ్యాంగుడు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జాయింట్ కమిటీ (టిజిడిజెఏసి) ఆధ్వర్యంలో మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేసిన టిజిడిజెఏసి నాయకులు. ఈ సందర్భంగా టీడిజేఏసీ నాయకులు మాట్లాడుతూ.కండరాల క్షీణత దివ్యాంగుడు రమేష్ తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు ఇంట్లో పెద్ద దిక్కు కోల్పోవాల్సి వచ్చింది అన్నారు. తల్లి రమేష్ కు అన్ని తనై తండ్రి లేని లోటు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చింది. విధి వక్రీకరించి అనారోగ్యంతో ఇటీవలే రమేష్ మృతి చెందడంతో తల్లి ఒంటరై పోయిందని తెలిపారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీడీజెఏసి నాయకులు బొంగోని శ్రీశైలం గౌడ్, పిడిచేటి నారాయణ, పిల్లి అంజయ్య, గంధమల జగన్, యాకూబ్, ఆకారం రాణి తదితరులు పాల్గొన్నారు.

# కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉందెకోడ్ రవికుమార్

**– ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు**

**మక్తల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**

మక్తల్ కిరాణా, జనరల్ కాన్ఫెక్షనరీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉందెకోడ్ రవికుమార్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అసోసి యేషన్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నూతన అధ్యక్షుడిగా ఉందెకోడ్ రవికుమార్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన కార్యదర్శి గా మనసాని రంజిత్, కోశాధికారి గా పవన్ కుమార్ సైతం ప్రమాణం చేశారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహ కోశాధికా రులు, సహ కార్యదర్శులు, సలహాదారులు, పీఆర్వో లు మొత్తం 47 మందితో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఉందెకోడ్ రవికుమార్ మాట్లాడుతూ కిరాణ జనరల్ అసోసియేషన్



సభ్యులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘానికి భవనం ఏర్పాటు తోపాటు కాంపౌండ్ వాల్, బాత్ రూమ్, ఇతర సదుపాయాలు కల్పించేందుకు కృషి చేసిన గత అధ్యక్షులు, పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. తన హయాంలో అసోసియేషన్ నిధులు పెంచడంతో పాటు, ఇతర సౌకర్యాలు కల్పించడం, సభ్యులం దరి ఆమోదం మేరకు ప్రతి నెలా చివరి మంగళ వారం దుకాణాల బంద్ పై సామూహిక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం సభ్యులం దరూ అధ్యక్షుడు రవికుమార్ ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిట్యాల నూర్ పాషా, రఘు ప్రసన్న భట్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, తిరుపతయ్య, మనసాని సురేష్ ప్రభాత్,అబ్దుల్ రవుఫ్ నరేశ్, నాగరాజ్, బస్సయ్య నగరేశ్, రాకేశ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థలోని ఇళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి : సిపిఎం

**కొమురవెల్లి (జనం సాక్షి) :**

మండలంలోని శిథిలావస్థలో ఉన్న 11 గ్రామాల పెంకుటిళ్లను పరిశీలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్ అన్నారు. మంగళవారం మండలం ఐనాపూర్ సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి నా అనంతరం మాట్లాడారు. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్నటువంటి ఇళ్ల ప్రజలను ఈ కాంగ్రెస్ భుత్వం పట్టించుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసి ఈ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపునియాల్సినటువంటి పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారీ పుల్లంపల్లి సాయిలు గ్రామ కార్యదర్శులు కానుగుల రాజు పాశం చంద్రయ్య పబ్బోజు నవీన్ దండు శంకర్ కర్రోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతును ఆపలేరు

**- భవన నిర్మాణ సంఘ నాయకులు ఆశన్న**




**వీపనగండ్ల,సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**

మేస్త్రీ సంఘం (సిఐటియు) అనుబంధం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమానికి వెళ్లే క్రమంలో పోలీసులు ముందస్తుగా మేస్త్రి సంఘం నాయకులను అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. మేస్త్రిర్ల సంఘం సిఐటియు మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల నాయకులు ఆశన్న తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు మేస్త్రీల సంఘం నాయకులు ఆశన్న మాట్లాడుతూ ప్రశ్నించే గొంతును అక్రమ అరెస్టులతో ఆపలేరని అన్నారు. ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రైవేటు భీమా సంస్థలకు ఇవ్వాలన్న నిర్ణయాలను రద్దు చేయాలన్నారు. ఈ సమస్యలను పరి ష్కారం కోసం 23 తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్ర మానికి వెళ్లే సంద ర్భంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదు అన్నారు. అక్రమ అరెస్టు లను ఖండించాలని వారిని డిమాండ్ చేశారు. మేస్త్రిల్లు డి మల్లేష్, ఎన్.కృష్ణయ్య, అల్లే మద్దిలేటి,డి రాజు, కృష్ణయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించిన మాజీ ఎంపీటీసీ

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 23 :** జాలపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా వాగు వద్ద బతుకమ్మ నిమజ్జనానికి విద్యుత్ స్తంభాలకు సంబంధించిన కండక్టర్ లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే.. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ దూల్మిట్ట విద్యుత్ ఏఈ రాజు తో మాట్లాడి రెండు విద్యుత్ స్తంభాలకు కండక్టర్ వేయించి బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ అధికారులకు స్థానిక ఎంపిటిసి చిట్కూరు కమలాకర్ ధన్యవాదాలు తెలిపారు.





# దాతృత్వం చాటుకున్న ఎన్నారై దంపతులు

- పండుగ సందర్భంగా జీపీ సిబ్బందికి డబ్బులు పంపిణీ

**చేర్యాల సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి గత మూడు నెలల నుండి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి ఎన్నారై దంపతులైన డాక్టర్ పెడుతల ప్రతాప్ రెడ్డి బాలమణి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన ఎన్నారై దంపతులు 9 మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఒక్కొక్కరికి రూ.5000 రూపాయల చొప్పున బతుకమ్మ దసరా పండుగ ఖర్చులకి పంపడం జరిగింది. వారికి గ్రామ ప్రజలు సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

# గర్భిణుల పోషకాహార సమస్యల పరిష్కారానికే న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**కొల్చారం, జనం సాక్షి :** గర్భిణీ స్త్రీలలో పోషకాహార సమస్య పరిష్కరించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం గర్భిణీలకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రంగంపేట కొల్చారం ఎనిగండ్ల గ్రామాలలో గర్భిణీలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు శేఖర్, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొండ కృష్ణ, వెంకట్ గౌడ్, బాలరాజు, నగరం నాగరాజు, రవీందర్ గౌడ్, ఆగం గౌడ్ ,సహకార సంఘం డైరెక్టర్లు రమేష్ ,ప్రవీణ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న తాడూరు వాగు

- ఆందోళనలో గ్రామాల ప్రజలు రాకపోకలు బంద్
- వంతెన నిర్మాణానికి మోక్షమెప్పుడో..?

**చేర్యాల సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** భారీగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని తాడూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. సోమవారం రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి తాడూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో చేర్యాల నుండి తాడూరు,చిట్యాల, దానంపల్లి ప్రధాన రహదారి పైన రాకపోకలు నిలిపి వేశారు. వరద నీరు ఎగువ నుండి ఎక్కువగా వస్తుండటంతో ప్రయాణికులకు ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో పోలీసుల సూచన మేరకు వాహనాలను అడ్డు పెట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రయాణికులు అత్యవసరం అనుకుంటే అంకిరెడ్డిపల్లి మీదుగా ప్రయాణించాలని చేర్యాల ఎస్సై వేముల నవీన్ గ్రామస్తులకు,ప్రయాణికులకు సూచించారు.






# జిల్లాలో బాలికల సంరక్షణ, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 23 జనంసాక్షి**
పోషణ మాసం, బేటి బచావో – బేటి పడావో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమం అదే విధంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.పిల్లలు, మహిళలకు పౌష్టికాహారం, లోపం వల్ల జరిగే అనర్థాలపై కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు ప్రతి అమ్మాయి చదువులోనే కొనసాగే విధం గా చూడాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహించే పరిస్థితులు ఉంటే ముందే అరికట్టే విధంగా జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, డి.సి.పి.ఓ. రాంబాబు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ పాటుపడాలి : శ్రావణ్




**కృష్ణ, సెప్టెంబర్ 23(జనం సాక్షి):** బాలల సంరక్షణ కోసం బాలల కమిటీలు పాటు పడాలని బాలల సంరక్షణ అధికారి శ్రావణ కుమార్ అన్నారు. మంగళవారం కృష్ణ మండలం తంగిడిగి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక మారెమ్మ దేవాలయ ప్రాంగణంలో గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీని గ్రామ పంచాయతీ సెక్రటరీ వీరేష్ సమక్షంలో ఏర్పాటు చేశారు. సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పిల్లలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకో నిరావాలని, బాల్య వివాహాలు చేయకూడదని, పిల్లలను పనులకు పంపకూడదని, ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న పథకాలు, సేవల గురించి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వీరేష్, శ్రావణ్ కుమార్, సంతోష, వెంక టేష్ గౌడ్, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయ భూమి కబ్జా ప్రధాన రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో

**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో దుర్గమ్మ ఆలయం వద్ద గ్రామ కంఠం భూమిని కొందరు రియాల్టర్లు కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తూ మంగళవారం చేగుంట– మెదక్ రోడ్డుపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. జెసిబి తో ఆలయం ముందు పనులు ప్రారంభించగా పెద్ద మొత్తంలో గ్రామస్తులు మహిళలు ఆలయం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. అనంతరం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు మహిళలు రోడ్డుపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో దుర్గమ్మ ఆలయం వద్ద గ్రామ భూమిని ఆక్రమించి పనులు చేపట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గుడి ఆవరణలో ఉన్న 25 గుంటల భూమిని రియాల్టర్లు కబ్జా చేసి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టడంపై యువత అభ్యంతరం తెలిపారు. అమ్మవారి చూపు గ్రామంలో పడకుండా అడుగోడలు పెడతారా అని ప్రశ్నించారు. గ్రామ కంఠం భూమికి బదులుగా ఆలయ ఆవరణం స్థలాన్ని వదలాలని రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ పోలీసుల



బందోబస్తు సంఘటన స్థలానికి చేరి ఆందోళనకారులకు సముదాయించారు. భూ రక్షణ కోసం చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు శాంతియుత వాతావరణం లో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిని పిలిపించి సమస్యను పరిష్కరిద్దామని డీఎస్పీ నరేందర్ గౌడ్ గ్రామ ప్రజలకు తెలిపి శాంతింప చేశారు.

# యావాపూర్‌లో ఉచిత మెగా పశు వైద్య, ఫెర్టిలిటీ శిబిరం

**తూప్రాన్, సెప్టెంబర్ 23( జనం సాక్షి):** తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం శ్రీసత్య సాయి ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం, ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య తో కలిసి గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పాడి పశువులలో పునరుత్పత్తి సమస్యలు రైతుల లాభనష్టాలపై ప్రభావం చూపుతాయని, గర్భకోశ వ్యాధిగ్రస్త పశువులకు సమయానికి చికిత్సలు అందించి




మందులు వాడాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని, మేలు జాతి దూడల సంతతికి కృత్రిమ గర్భధారణ విధానాన్ని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో మొత్తం, 18 ఆవులు, 48 గేదెలలో గర్భకోశ పరీక్షలు, 72 పశువులలో సాధారణ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా దూడలకు నట్టల నివారణ మందులు, పాడి పశువులకు క్యాల్షియం, లివర్ టానికులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, సెక్రటరీ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, సహాయ సంచాలకులు డాక్టర్ తిరుపతి, తూప్రాన్ మండల పశువైద్య అధికారి డాక్టర్ లక్ష్మి చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు శంభుని శ్రీనివాస్, సెక్రటరీ నాగరాజు, ఎల్ఎస్ఏలు రాజిరెడ్డి, రమేష్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ డాక్టర్ డి. లింగమూర్తి, గోపాలమిత్రలు అశోక్, రామస్వామి, శ్రీనివాస్, శేఖర్, ఆఫీస్ సబార్డినేట్స్ కృష్ణ, చిరంజీవి, రామకృష్ణ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ కళాజాత ప్రదర్శన

### - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ పై స్వరమాధురి కళాజాత బృందంచే నాగర్ కర్నూల్ జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. 23/09/2025, మంగళవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్వరమాధురి జానపద కళాబృందంచే నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడారు. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణపై అవగాహన పెంచుకోవడం వలన హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధిని అరికట్టగలమని, కావున మంగళవారం 23 నుంచి 26 వ తారీకు వరకు నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతంలో కళాజాత బృందం చే పాటలు, రోల్ ప్లే ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు డిఎంహెచ్ఓ తెలిపారు. ఈ స్వరమాధురి జానపద బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేణయ్య, దిశా ప్రోగ్రాం మేనేజర్ రమేష్, రవీందర్ రెడ్డి, సాయికుమార్, స్వరమాధురి కళాజాత బృంద టీం లీడర్ బి. శ్రీనివాసులు, పర్యవేక్షకులు విజయ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** ఆయుర్వేద శిబిరంలో 200 మందికి పైగా ఉచిత మందుల పంపిణీ ధన్వంతరి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ఉచిత ఆయుర్వేద శిబిరం ను మంగళవారం నాడు నిర్వహించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ సూపరెంటెంట్ ఆర్థోపెడిక్ విభాగ అధిపతి డాక్టర్ వి.శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరంను ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల ఆరోగ్య వైద్య సేవలు ఈ జిల్లా వాసులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్, జనరల్, గైనకాలజీ ప్రసూతి సర్జరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆయుర్వేద శిబిరంలో జిల్లాలోని ప్రముఖ ఆయుర్వేదిక్ ప్రభుత్వ వైద్యులు200 మంది రోగులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా విలువైన మందులు పంపిణీ చేశారు. ఇందులో దీర్ఘ కాలిక రోగాలు, కీళ్ళ వాతం, రక్తపోటు, మధుమేహం, వంటి రోగాలకు మందులు పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ మాట్లాడారు. గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రజలు సోమవారం నుండి శనివారం వరకు ఆయుష్ ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ గోపాల్ నాయక్, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సురేష్, డాక్టర్అజర్ అహ్మద్, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ షాబజ్ మాలిక్, ఆయుర్వేద ఫార్మసిస్ట్ లు పలుస మురళి కృష్ణ గౌడ్, వెంకట్ స్వామి, యోగా సాగర్, అంజలి, బాబా సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు తదితరులు పాల్గొన్నారు.

### సదాశివపేటలో ఉచిత ఆరోగ్య శిబిరం




**సదాశివపేట సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** విస్డం రైజింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మంగళవారం పట్టణంలోని శివపురి కాలనీలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో షుగర్, బీపీ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇతర వ్యాధులకు సంబంధించి తగిన సూచనలు, సలహాలు వైద్యులు అందించారు. కాలనీ వాసులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ,సిబ్బందితో పాటు విస్డం రైజింగ్ ఫౌండేషన్ సదాశివపేట సభ్యులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# నేడు పెద్దగొట్టిముక్లలో శ్రీ చక్ర ధ్యాన మందిరం ప్రారంభం

**శివ్వంపేట సెప్టెంబర్ 23 జనంసాక్షి:** శివ్వంపేట మండలం పెద్దగొట్టి ముక్ల గ్రామ శివారులోని 500 సంవత్సరం నాటి ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం ఉన్నది. ఈ ఆలయానికి చెందిన కొంత భూమిని ఆలయ ట్రస్టు సభ్యులు, గ్రామ పెద్దలు ఈ ధ్యాన మందిర నిర్మాణానికి ఇచ్చారు. 450 మంది దాతల సహకారంతో 18 /18 శ్రీ చక్ర పిరమిడ్ ఆకారంలో పత్రీజీ మహా శ్రీ చక్ర ధ్యాన్య మందిరాన్ని అద్భుతంగా నిర్మించారు, పత్రీజీ ఆశ్రమ శిష్యుడు గణేష్ ఆధ్వర్యంలో దీని నిర్మాణ పనులు కొనసాగాయి. ఇందులో ప్రతిరోజు ఒకేసారి 75 నుంచి 80 మంది ధ్యానం చేసుకోవచ్చు. ప్రధాన ధ్యాన మందిరానికి అనుగుణంగా మరో నాలుగు పిరమిడ్ మందిరాలు నిర్మించారు, అలాగే ఇక్కడ వంట, వసతి కోసం గదులు సైతం ఉన్నాయి. ఈనెల



24న ఉదయం 11 గంటలకు బ్రహ్మర్షి శివాజీ పత్రీజీ దివ్యములతో దీనిని ప్రారంభించనున్నట్లు ధ్యాన మందిర నిర్వాహకులు గణేష్ తెలిపారు. కాబట్టి సమస్త గ్రామస్తులు అందరికీ ధ్యాన మందిరం తరపున ఆహ్వానం పలుకుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ధ్యాన మందిరం



తోపాటు పాలరాతి శివుడీ విగ్రహం, అలాగే పత్రీజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరణ ఉంటుందని ఆయన తెలిపారు.




# అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు: సిపిఐ

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 23 జనంసాక్షి** అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. మంగళవారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ పరిహారం కోసం బ్యాంకు అకౌంట్‌లను ఇవ్వండి

### - రైతులను కోరిన ఆర్డిఓ

**తూప్రాన్ సెప్టెంబర్ 23( జనం సాక్షి):** రీజనల్ రింగ్ రోడ్డు పనుల కోసం చేపట్టిన భూసేకరణ పరిహార చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేసినామని భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం అందించడమే కాకుండా, వారికి త్వరితగతిన తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటునట్లు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఆర్డీవో కార్యాలయం లో సిబ్బందులతో మరియు తూప్రాన్ తహసీల్దార్ చంద్రా శేఖర్ రెడ్డి తో కలిసి క్షేత్ర సిబ్బందితో సమావేశంలో ఇప్పటికే 630 మంది రైతులకు గాను 505 మంది రైతుల నుండి బ్యాంకు ఖాతా వివరాలు ఇచ్చారని మిగతా కొంతమంది ఇవ్వాల్సింది వెంటనే ఆర్డిఓ కార్యాలయంలో ఇవ్వాలని సేకరించినట్లు తెలిపారు. తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన రైతుల ఖాతాల్లో పరిహారం నేరుగా జమ చేయబడునని, అయితే ఇప్పటికీ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించని లబ్ధిదారుల ఖాతాల్లో చెల్లింపులు జరగవు అని తెలియజేశారు. ఇప్పటివరకు బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వని రైతుల లబ్ధిదారులు, తక్షణమే సంబంధిత ఆర్డీవో సిబ్బందికి తమ బ్యాంకు పాస్‌బుక్ నకలు, ఆధార్ కార్డు ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలని ఆర్డీవో తెలిపారు. బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వక పోతే, జిల్లా కలెక్టర్ మధ్యవర్తిత్వంతో ఇచ్చే పరిహార పెంపు అవకాశాన్ని కూడా కోల్పోతారని తెలిపారు. ప్రభుత్వం రైతులందరికీ సమయానికి పరిహారం అందేలా కట్టుబడి ఉన్నందున, లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా తమ ఖాతా వివరాలను అందించి, చెల్లింపులు పొందవలసిందిగా కోరారు.





## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఉర్కొండ సెప్టెంబరు 22 (జనం సాక్షి ):**
మండలంలోని పలు గ్రామాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రి నుండి ప్రారంభమయ్యాయి. భక్తులు మండపాల్లో దేవీ విగ్రహాలను ప్రతిష్టించి విద్యుత్ దీపాలతో, పూలతో ముస్తాబు చేశారు. రోజుకో అలంకారంతోపాటు అభిషేక, అర్చనలు, ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. మండలములోని ఉరుకొండ పేట,జకినాలపల్లి తదితర గ్రామాలలో అమ్మవారు బాలాత్రిపురసుందరి (శైలపుత్రి) అవతార అలంకరణ, చతుష్షష్టి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులతో పాటు కుటుంబ సభ్యులు హాజరై పూజలు చేశారు. పలు గ్రామాలలో భక్తులు, భవానీ దీక్షాపరులతో ఆలయం పోటెత్తింది. భవానీ, దుర్గామాత నామస్మరణలతో మార్మోగింది. సాయంత్రం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రీనివాసశర్మ అమ్మవారి అవతార విశిష్టతను వివరించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ యువ కుల ,మహిళలు బతుకమ్మ ,కోలాటాలు కార్యక్రమాలను నిర్వహించారు.

## పేట శక్తి పీఠంలో హోమంబి అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం - శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్న వరాత్రి బ్రహ్మోత్స వాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయాత్రిగా దర్శనం ఇచ్చారు. ఈ సంద ర్భంగా శ్రీ గాయత్రి హోమం వైభవంగా నిర్వహించారు. హోమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు నంది రాజశేఖర్ రేణుక దంప తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి మహా నైవేద్యం సమర్పణ చేశారు.ఈ సందర్భంగా, భక్తులకు అన్నదానం చేశారు. ప్రముఖ తెలుగు సీరియల్ నటి విష్ణుప్రియ స్వయంగా భక్తులకు వడ్డిం చారు. అంతకు ముందు అమ్మవారికి పూజలు నిర్వహించారు.



# అట్టడుగు నుంచి అధిపతి వరకు మాధవరావు ప్రస్థానం

**అంకుటిత దీక్ష అతడి సొంతం**
**కుటుంబ ఆరోగ్య ఇబ్బందులే**
**ఆయన ను డాక్టర్ వైపు మళ్ళించాయి**

**శివ్వంపేట సెప్టెంబర్ 23 జనంసాక్షి :** కుటుంబం మొత్తం కష్టాల సుడిగుండం చిక్కుకుపోయి విల విల లాడుతుంటే తాను ఆ సుడిలో చిక్కకుండా చిన్నతనం నుంచి ఎదురైనా కష్టాలను ఎదుర్కొంటూ ధైర్యంగా ముందుకు సాగారు. అంకుటిత దీక్ష, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకొని నేడు సమాజానికే ఆదర్శంగా నిలిచినా వైద్య శాఖ రాష్ట్ర స్థాయి అధికారి, ప్రస్తుత వైద్యరంగంలో న్యూరో అధిపతిగా మన మాధవరావు ఎదగడం మన జిల్లాకే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని పలువురు అభినందిస్తున్నారు. శివ్వంపేట మండలం చండి గ్రామానికి చెందిన వీరామల్ల మాధవరావు ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం లో 23-6-1963లో నారాయణ రావు శేషాబాయి దంపతులకు ఐదవ సంతానంగా మాధవరావు జన్మించారు. మొత్తం తొమ్మిది మంది సంతానం లో అనారోగ్య సమస్యల వల్ల కొందరు చనిపోయారు. బీద కుటుంబం లో జన్మించిన మాధవరావు తన జీవితంలో ఎదురైనా ఇబ్బందులను లెక్కచేయకుండా, ఆర్థిక భరమైన సమస్యలు వచ్చిన వాటిని అధిగ మించి చిత్తశుద్ధి తో కూడిన తన లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగారు. మాధవరావు ప్రాథమిక విద్యాభ్యాసం 1 వ తరగతి నుంచి 3 వ తరగతి వరకు స్వగ్రామైన చండీ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి దొంతి లో, 5,6 తరగతులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అల్వాల్ లో 7,8,9 తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కొనసాగింది. 1978 నుంచి 1980 వరకు జోగిపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ చదువుతూ కేంద్ర ప్రభుత్వం అందించే మేరీట్ స్కాలర్ షిప్ ఎంపికయ్యడు. ఇదే కళాశాలల్లో 1980 నుండి 1983 వరకు డిగ్రీ పూర్తి చేశాడు. జోగిపేట లో ఇంటర్ చదువుతుండగా ఆయన సోదరి రుక్మిణి రక్తహీనత తో బాద పడుతూ అలాగే పెద్దనాన్న కుమారుడు రాజేశ్వర్ రావు తీవ్రమైన విష జ్వరానికి గురై వారికి సరైన వైద్యం అందాక మృతి చెందారు. ఈ ఘటన మాధవ రావు ను అనేకంగా కలచివేసింది. దీంతో ఆయన లో డాక్టర్ కావాలనే ఆశయం మరింత పెరిగింది. మాధవ రావు ఆ క్షణం నుంచి ఎలాగైనా తాను వైద్యరంగాన్ని ఎంచుకోవాలనే దృఢ నిశ్చయానికి వచ్చారు. అక్కడి నుంచి ఆయన వరంగల్ లోని కాకతీయ వైద్య కళాశాల లో అర్హత పరీక్ష రాసి సీటు సంపాదించారు, అక్కడే ఎం. బీ.బీ.ఎస్ పూర్తి చేశాడు. అదే కళాశాలలో ఎం.డీ. చదువుతున్నా సమయంలో 1994లో మొదటి







పరీక్ష లోనే ఉత్తీర్ణత పొందడంతో సింగరేణి ప్రభుత్వ వైద్యాధికారిగా మాధవ రావు కు ఉద్యోగం వచ్చింది. అక్కడి నుంచి లోయర్ మానేరు డ్యాం వైద్యాధికారిగా వచ్చి 1997 వరకు అక్కడే పనీ చేశారు. 1997 నవంబర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ కు బదిలీ అయ్యారు. ఇదే సమయంలో డాక్టర్ మాధవరావు బీదల కోసం శ్రమించి పనిచేయడంతో ఆయన సేవలను మెచ్చిన జిల్లా అధికార యంత్రంగం, ఆయనను మండల ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక చేశారు. జిల్లా వైద్యాధికారి లక్ష్మీ చేతుల మీదుగా 2003లో మండల ఉత్తమ వైద్యాధికారి గా అవార్డు అందుకున్నారు. ఐతే గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవాలు అందించాలనే ఆశయంతో సంవత్సరన్నరా తరువాత తిరిగి లోయర్ మానేరు డ్యాం వైద్యాధికారిగా వెళ్ళారు. అక్కడ 2004 వరకు విధుల్లో ఉన్నారు. 2004 నుంచి 2007 వరకు వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో ఎండీ స్పెషలిటీ కోర్స్ పూర్తి చేశారు. 2007 సంవత్సరంలో రాష్ట్రస్థాయి లో నిర్వహించిన మదుమేహ, పక్షవాతం పరిశోదన పాత్ర సమర్పణలో మాధవరావు ద్వితీయ స్థాయిలో నిలిచి అవార్డు సాధించారు. ఈ అవార్డును ఎన్టీఆర్ యూనివర్సిటీ డీ.ఎం.వో. ఐవీ రావు నుంచి అందుకున్నారు. 2005 నుంచి 2013 వరకు హైదరాబాద్ లోని గాంధీ దావఖానా లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ, ఈ సమయంలో గాంధీ ఆసుపత్రి కి చికిత్స కోసం వచ్చే పేద రోగులను ఆదుకోవడమే కాకుండా దగ్గరుండి వైద్య సేవలు అందించి నుంచి పేరు ప్రఖ్యతలు మాధవ రావు పొందడం జరిగింది. 2013 ఆగస్టులో రాష్ట్రస్థాయి డి ఎం పరీక్షలో అద్భుత మార్కులు సాధించడంతో అప్పటి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయనను గాంధీ నుంచి తిరుపతి వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ లో డీ ఎం సూపర్ స్పెషాలిటీ( న్యూరాలజీ ) గా వెళ్లారు. సాధారణ ఉద్యోగమైతే చాలనుకున్న తనకు పెద్దన్నయ్య పురుషోత్తమరావు ఒక సోదరుడిగా కాకుండా తండ్రిలా తన వెన్నంటి ఉంటూ ప్రోత్సహించడంతోనే ఈ రోజు ఈ ఉన్నత స్థితికి చేరుకున్నానని మాధవ రావు తెలిపాడు. వైద్యరంగంలో అనేకమంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

**నేడు న్యూరాలజీ అధిపతిగా డాక్టర్ మాధవరావు**

వరంగల్ జిల్లా కాకతీయ మెడికల్ కాలేజీకీ చెందిన కే ఎం సీ ఆసుపత్రిలో మెడికల్ విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ, కొన్ని సంవత్సరాలుగా అదే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా న్యూరాలజీ విభాగంలో మాధవరావు పనిచేస్తున్నారు. ఆయన సేవలను మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డాక్టర్ మాధవరావును కేఎంసీ కళాశాల న్యూరాలజీ డిపార్ట్మెంట్ కు అధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న ఈ న్యూరాలజీ విభాగ అధిపతి పోస్టుకు డాక్టర్ మాధవరావు చేరికతో ఇకపై సాధారణ రోగులకు సైతం న్యూరాలజీ సేవాలు ఉపయోగపడనున్నాయి. ఈ పోస్టు కు డాక్టర్ మాధవరావు ఎంపికతో తెలంగాణలో అతిపెద్ద న్యూరాలజీ డిపార్ట్మెంట్ గా కేఎంసి అవతరించనున్నది, ఇప్పటికే దేశవ్యాప్తంగా పేరుగాంచిన కళాశాలలో చదివినవారు ఇక్కడ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ మాధవరావు ఇదే కళాశాలలో ఎంబిబిఎస్ ఎండి పట్టా పొంది, పలు ప్రాంతాలలో పనిచేసి, తిరిగి ఇదే కళాశాలకు ప్రొఫెసర్ గా ఎంపికవ్వడం ఎంతో అభినందనీయం, గర్వకారణం. ఈ సందర్భంగా డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ కాకతీయ మెడికల్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకువస్తానని, కేఎంసీ కళాశాలకు న్యూరాలజీ డిఎం తీసుకురావడమే తన ప్రధాన ధ్యేయంగా పని చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే దవాఖానాలో న్యూరో ఇన్టెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసి నిరంతరం రోగులకు న్యూరాలజీ సేవలు అందేటట్లు కృషి చేస్తానన్నారు. మందులకు లొంగని మూర్చరోగులకు, న్యూరో సర్జన్ నిమ్స్ వారితో మాట్లాడి వైద్యం చేస్తామన్నారు. మతిమరుపు, పక్షవాతం రోగులకు అలాగే పార్కిన్ సన్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ మాధవరావు వెల్లడించారు. తాను పేద ప్రజల వైద్యం కోసం నిరంతరం క్షమిస్తున్నట్లు తెలిపారు.

# జగదాంబ అమ్మవారికి బోనాల ఊరేగింపు

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**





**చిలప్ చేడ్,23సెప్టెంబర్ జనంసాక్షి :** మండల పరిధిలోని సొంప్లా తాండాలో మంగళవారం నాడు తాజా మాజీ సర్పంచ్ కోలా బిక్షపతి స్వామి ఆధ్వర్యంలో తండావాసులు జగదాంబ అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించిన్నారు జగదాంబ అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునిత లక్ష్మారెడ్డి జగదాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బిక్షపతి స్వామి మాట్లాడుతూ తాండ స్వాములు గత 15 సంవత్సరాలుగా జగదాంబ అమ్మవారి మాల ధరిస్తూ మహారాష్ట్రలోని పొరకు బయలుదేరు తామని అక్కడకు చేరుకొని జగదాంబ అమ్మవారి ఆశీస్సులు పొంది తిరుగు ప్రయాణం అవుతామని అన్నారు. అనంతరం చిట్కుల్ గ్రామంలోని భద్రియ తాండాలోని జగదాంబ అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,తాజామాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, బుజ్జిబాయ్,అంకం యాదగిరి,ఎంపిటిసి మల్లయ్య,కోఆప్షన్ సభ్యులు షఫీ,నాయకులు బెస్త లక్ష్మణ్,దుర్గా రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,ఎంసి విటల్, వీరస్వామి,ముకుంద రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శంకరయ్య,విట్టల్,అంబర్ సింగ్, నాయకులు పాల్గొన్నారు.



# బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు దర్శనం


**- బాల త్రిపుర సుందరీ దేవిగా వాసవి మాత దర్శనం**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం సాయి బాలాజీ సిండికేట్, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 55వ తేదీ శరన్నవరాత్రి ఉత్స వాలు ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు సాయి బాలాజీ సిండికేట్ పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**



**నారాయణపేట 23 సెప్టెంబర్ (జనం సాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని గట్టుపై శ్రీగిరి పీఠంపైన కొలువైన భవానీ మాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గురుమిట్కాల్ సుజాత మహిళలకు గాజులను పంపిణీ చేశారు. ఇటు గ్రామ నడిబొడ్డున కొలువుతీరిన దుర్గామాత విగ్రహానికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**మార్కండేయ దేవాలయంలో గాయత్రీ దేవి రూపంలో**



**మల్దకల్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయంలో మొదటిసారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు మంగళ వారం అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించారు. పద్మశాలి కులబాంధవుల ఆధ్వర్యంలో అభిషేకం,విశేష పూజలు నిర్వహించి అమ్మవారికి పులిహోర నైవేద్యంగా సమర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిపామని భక్త మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు దామ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులబంధువులు పిల్లలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

**శ్రీ మాత్రే నమః రచన కోసం పుస్తకాల పంపిణీ**

**మాగనూరు (జనం సాక్షి) సెప్టెంబర్ 23:** హైదరాబాద్ కు చెందిన కమ్మరి రవికుమార్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా దేవి నమాము శ్రీ మాత్రే నమః అని బుక్కు ప్రింటింగ్ చేయించారు ,ఒక్క బుక్కులో శ్రీమాత్రే నమః శ్రీ మాత్రే నమః అని పదివేల సార్లు రాయల్సి ఉంటది, 400 బుక్కులు ప్రింట్ చేయించారు, మంగళవారం రోజు కమ్మరి రవికుమార్ తండ్రి కమ్మరి చంద్రప్ప 75 వజ్రోత్సవాల సందర్భంగా వారి పేరు మీద ఉట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన అంబాత్రయ క్షేత్రంలో భవాని మాల ధారణ చేసిన భక్తులకు పంపిణీ చేశారు, దేవి నవరాత్రులలో దేవి నామస్మరణ చేయడానికి చాలా ఉపయోగపడుతుందనీ, భవాని మాల ధరించిన వాళ్ళు ఖాళీగా కూర్చోకుండా నిత్యం నామస్మరణ చేయడానికి కృషిచేసిన రవికుమార్ ను పలువురు అభినందించారు.



**శ్రీ గాయత్రీ మాత అలంకారంలో వాసవి మాత**

**మల్లకల్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ గాయత్రీ మాతగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి,రవి, చైతన్య,ప్రద్యుమ్నులు విశేష పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాన్నము నివేదన చేశారు.మంగళవారం పూజా దాతలు పల్లా ఈశ్వరయ్య,పల్లా నర్సింహయ్య,గణేకల్ వీరేష్ దంపతులు పూజలు నిర్వహించారు.సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు..**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 23 :** చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగా యి. మహిళలు ఊరంతా ఆడుతూ పాడుతూ ఘనంగా నిర్వహించారు. అనంతరం చెరువు కెళ్ళి నిమజ్జనం చేశారు. పప్పు చెక్కరతో కలిపిన ప్రసాదాన్ని ఆరగించారు.

**గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు**



**తూప్రాన్ సెప్టెంబర్ 23( జనం సాక్షి):** తూప్రా మున్సిపల్ పరిధిలోని మహంకాళి దేవాలయంలో దేవి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు రెండవ రోజు అమ్మవారు గాయత్రి రూపంలో కొలువుదీరినారు అమ్మవారికి చతుర్ధి పూజ చండీ హెూమం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు రాత్రి అమ్మవారికి అలంకరణ కార్యక్రమాలను చేపట్టారు..

**బ్రాహ్మచారిణిగా.. వనదుర్గమ్మ**



**పాపన్నపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గోకుల్ షెడ్ లో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం వనదుర్గమ్మను గాయత్రీ దేవి రూపంలో గులాబీ రంగు వస్త్రాలు,వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారు బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది.

**గాయత్రీ దేవిగా భ్రమరాంబికా దేవి**



**అమీన్పూర్, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భ్రమరాంబికా దేవి మంగళవారం గాయత్రి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆవే కమిటీ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేకంగా హెూమాలు నిర్వహించారు. అమీన్పూర్ మండల పరిధిలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

**బాల త్రిపుర సుందరీ దేవిగా వాసవి మాత దర్శనం**



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం సాయి బాలాజీ సిండికేట్, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 55వ తేదీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

## దళిత బిడ్డ అఖిలకు ఘన సన్మానం



**వీపనగండ్ల, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** వీపనగండ్ల గ్రామంలో రాజు వెంకటేశ్వరమ్మ దంపతుల కూతురు అఖిలకు వనపర్తి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. అలాగే ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నంత స్థాయి చదువులు చదవాలని తన తండ్రి కలను నిజం చేసిన అఖిల అని అన్నారు. గొప్ప చదువులు చదివి దళిత జాతికి పేరు తెచ్చిన మహనీయుల విగ్రహాల ముందు వాళ్ళ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అఖిలను ఘనంగా సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గద్దల రాముడు, గౌరవ సలహాదారుడు మీసాల శీను, ప్రధాన కార్యదర్శి దయ్యపు రాజు, మీసాల నాగరాజు పంచాయతీ కార్యదర్శి దయ్యపు రాముడు, తప్పేట స్వాములు, సభ్యులు దయ్యపు మద్దిలేటి గద్దమీద కురుమయ్య జోల్ల అశోక్ బొల్లి నరేందర్, గద్దమీది రాముడు, బండారి విష్ణు,తోలు రాముడు,మీసాల. వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



## దసరాకు ఊరెళ్తున్నారా? జర భద్రం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 23 జనంసాక్షి :** దసరాకు ఊరెళ్లేవారు జాగ్రత్త. సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీ లించండి. మీ సమాచారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఇవ్వండి. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో పెట్టడం మంచిదని ఇంటి తాళాలు మీతో పాటే తీసుకెళ్లండని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అన్నారు. ఎక్కువ రోజులు ఊరెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారమివ్వాలి.ఇంటి తాళాలు పూలకుండీలు, షూ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద పెట్టొద్దు, డీవీఆర్ కనపడకుం డా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టాలి.ఊరెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దు,,కొత్త వ్యక్తుల కదలికలను గుర్తిస్తే తక్షణమే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలి, పోలీసులతో సమన్వయం ద్వారా చోరీల నియంత్రణ సులభం అవుతుందని ఎస్పీ తెలిపారు.













# మహిళల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ

**- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పద్మజ**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 23( జనం సాక్షి)**
మహిళల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పద్మజ అన్నారు. మంగళవారం సదాశివపేట ప్రాజెక్ట్ పరిధిలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పద్మజ రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ అందిస్తున్న సేవలను వివరించి, మహిళల ఆర్థిక, సామాజిక స్థాయిని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం, మహిళలకు శ్రీమంతాలు చేసి బతుకమ్మ కార్యక్రమ ంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, ప్రత్యేక అధికారులు ఎస్.వి. భారతి, నిత్య, సునీత, సీడీపీఓ చంద్రకళతో పాటు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల అండ



**చిలప్ చేడ్,23సెప్టెంబర్ జనంసాక్షి :**
సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మండలంలోని గౌతపూర్ గ్రామానికి చెందిన మన్నే మధుకర్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 49,500 రూపాయలు మంజూరు కగా గంగారం గ్రామానికి చెందిన వజ్జని బీరప్ప కు 9,000,రూపాయలు కోమటి మధుకర్ కు 12,000,రూపాయల సీఎం సహాయనిధి ద్వారా మంజురైన చెక్కులను స్థానిక మండల నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి,విట్టల్, శంకరయ్య, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



**సదాశివపేట సెప్టెంబర్ 23(జనం సాక్షి)**
పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు 5,80,000 రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని అన్నారు.లబ్ధిదారుల తరపున టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, వాజీద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, నాయకులు సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎం సహాయ నిధి పేదల అండ**

**- ఏఐటిఏఫ్ తెలంగాణ**

**స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవర్**

**మొగుడంపల్లి, సెప్టెంబర్ 23,(జనం సాక్షి)**
ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఏఐటిఏఫ్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవర్ అన్నారు. మంగళవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సహకారంతో లబ్ధిదారులకు రూ. 60,000- విలువ గల చెక్కును పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిది పేద కుటుంబాలకు లబ్ధి



చేకూరుతుందన్నారు. జహీరాబాద్ యోజకవర్గం, మొగుడంపల్లి మండల పరిధిలోని దేవి బాయ్, ధన్సింగ్ రాథోడ్‌కు ఆయన నివాసంలో రూ. 60,000/- చెక్కుడు అందజేశారు. మొగుడంపల్లి మండల ఇంచార్జ్ రవీందర్ రాథోడ్ , యువ నాయకుడు గోపాల్ పవర్ , బాబు పవర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ**

**- నాగేష్ షట్కార్**



**నాగలిగిద్ద సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
మనుర్ మండలం మైకోడ్ గ్రామానికి చెందిన షేరీ కాశమ్మ రూ. 60 వెలు అనూష బాయ్ రూ. 1లక్ష 20 వెలు లబ్ధిదారులకు అందజేశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ ఆదేశాలతో సీఎం సహాయనిది చెక్కులను మంగళవారం మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ సెట్కార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవప్ప,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగయ్య స్వామి,ఓంకార్, అనంత్,అశోక్,నాగయ్యా తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో నిర్లక్ష్య ధోరణిలో ప్రభుత్వం

**- ముఖ్యమంత్రి సారుకు బతుకమ్మ పండుగంటే పట్టింపు లేదాశా..**

**చీకట్లో బతుకమ్మ ఆడాల్సిన మహిళల పరిస్థితి వచ్చింది**

**ఆడబిడ్డలన్నా ఇంత చిన్నచూపా?**

**- కాంగ్రెస్ సర్కారు వచ్చినంక చీరెలియ్యలే, వాటికి బదులు**

**ఇత్తనన్న రూ.500 సుత ఇయ్యలే..**

**- వేడుకలకు వీధిలైట్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయరా?**

**- బ్లీచింగ్ పౌడర్ కొనడానికి, లైట్లు పెట్టడానికి నిధుల్లేవా?**

**- పండుగ నిర్వహణలో కాంగ్రెస్ సర్కారు తీరుపై మహిళల అసంతృప్తి**

**నంగునూరు,సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ సర్కారు కొలువుదీరిన కాన్నుంచి ప్రతి యేడు బతుకమ్మ పండుగకు తీరొక్క రంగు చీరెలు తలా ఒకటి ఇచ్చేది. ఆడబిడ్డకు కానుక లెక్క ఇచ్చిండు అవి చూసి మురిస పోయేటోళ్లం. ఆడుకునేందుకు మంచి సౌలత్ చేసేది. వాడకట్టుకు చెరువుల కాడ పెద్ద పెద్ద లైట్లు పెట్టేది.చెత్తాచెదారం లేకుంట గ్రామ పంచాయతోళ్లు అంతా సాఫ్ చేసి బ్లీచింగ్ పౌడర్ కొట్టి మంచిగ చేసేది సాయంత్రం కాంగనే అందరం రాత్రి పది గొట్టెదాంక దాంక సంబురంగా ఆడుకునేది. కానీ గీ కాంగ్రెస్ సర్కారు వచ్చినంక చీరెలియ్యలే, వాటికి బదులు ఇత్తనన్న రూ.500 సుత ఇయ్యలే.. మరి మేం పండుగెట్లు చేసుకునేది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారుకు బతుకమ్మ పండుగంటే పట్టింపు లేదా.. ఆడబిడ్డలన్నా ఇంత చిన్నచూపా? అంటూ పేద, మధ్యతరగతి మహిళలు ప్రశ్నిస్తూనే ఆవేదన, అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. చాలాచోట్ల ఎంగిలిపూల బతుకమ్మకు ముందు, ఆ తర్వాత విద్యుత్‌దీపాలు లేక చీకట్లోనే ఆడుకోవాల్సి పరిస్థితి వచ్చిందని గుర్తుచేస్తున్నారు.పూల పండుగ బతుకమ్మ మొదలై మూడు రోజులవుతున్నా ఏర్పాట్లు చేయకపోవడంతో ఆడబిడ్డలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ కొనడానికి, లైట్లు బిగించడానికి నిధుల్లేని పరిస్థితి దాపురించింది. వేడుకలకు ఏర్పాట్లు చేయడానికి సీఎంకు మనసు రావడం లేదా? ఆడబిడ్డ వేడుకంటే గిట్టదా.. పట్టదా మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి.. అని వారు ప్రశ్నిస్తున్నారు. బతుకమ్మ పండుగకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన మహిళలకు కానుకగా చీర ఇచ్చేవారు. చీరకు బదులు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 ఇస్తుందని చెప్పిన సీఎం ఆ ఊసే ఎత్తకపోవడంపై పెదవి విరుస్తున్నారు. బతుకమ్మ చీరలను రద్దు చేసిన్రు.ఇప్పుడు బతుకమ్మ ఉత్స వాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా అని ప్రశ్నిస్తున్నారు.



నంగునూరు మండలవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు నిధులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత ఖర్చులతో గ్రామాల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతోపాటు బ్లీచింగ్ పౌడర్‌కు సైతం ఖర్చు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ సర్కారున్నప్పుడు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసి బతుకమ్మ ఆడుకునేందుకు స్థలం, లైట్లు, సౌండ్‌బాక్స్‌లు ఏర్పాటు చేసేది. ఇప్పుడు నిధులు లేకపోవడంతో అరకొర వసతులు ఏర్పాటు చేయాల్సి వస్తుందని, విద్యుత్ లైట్లు, సౌండ్స్ కోసం సొంతంగా లేదా దాతలపై ఆధారపడాల్సి వస్తుందని నిట్టూరుస్తున్నారు. వసతులు ఏర్పాటు లేకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నారని కార్యదర్శులు చెబుతున్నారు.






**చీరెకు బదులు రూ.500 ఎప్పుడిస్తరు? :** మహిళలకు చీరెకు బదులు రూ.500 ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. బతుకమ్మ పండుగ మొదలై మూడు రోజులవుతున్నా పండుగ గురించి పట్టింపులేదు. లైట్లు సక్రమంగా లేవు, చీకటితో ఇబ్బందులు పడుతున్నాం. కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు చీర ఇచ్చేవారు. ఇప్పుడు అది కూడా లేకపోయే.

# ఫిర్యాదారుల సమస్యలపై తక్షణమే స్పందించాలి

**వార్షిక తనిఖీలలో భాగంగా శాంతినగర్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**











**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ మంగళవారం శాంతి నగర్ పోలీసు స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శాంతి నగర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డీఎస్పీ,సిఐతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ,కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్‌లుగా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసీప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల రౌడీ, సస్పెక్ట్ హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డు లో నమోదు చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలి ముద్రాలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు,పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని,అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని, ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఓకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందు కెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీ లలో ఎస్పీ వెంబడి డి.ఎస్పీ మొగిలయ్య, శాంతి నగర్ సీఐ టాటా బాబు,ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఉన్నారు.

# స్వరమాధురి జానపద కళాబృందం హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణపై కళాజాత ప్రదర్శన

**- జెండా ఊపి ప్రారంభించిన డిఎంహెచ్ఓ డాక్టర్ కె. రవికుమార్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23(జనంసాక్షి):**

హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ పై స్వరమాధురి కళాజాత బృందం చే నాగర్ కర్నూల్ జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్వరమాధురి జానపద కళాబృందం చే నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ పై అవగాహన పెంచుకోవడం వలన హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధిని అరికట్టగలమని, కావున నేటి నుంచి 26 వరకు నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతంలో కళాజాత బృందం చే పాటలు, రోల్ ప్లే ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు డిఎంహెచ్ఓ తెలిపారు. ఈ స్వరమాధురి జానపద చాలా బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా



అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేణయ్య, దిశా ప్రోగ్రాం మేనేజర్ రమేష్, రవీందర్ రెడ్డి, సాయికుమార్, స్వరమాధురి కళాజాత బృంద టీం లీడర్ బి. శ్రీనివాసులు, పర్యవేక్షకులు విజయ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

పరిశుభ్రత, ప్రజాసేవలపై విపులంగా సమీక్షించారు. కేసులలో దర్యాప్తు, నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, క్రైమ్ ప్రివెన్షన్ చర్యలపై అధికారులతో సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఐజి పోలీసు సిబ్బంది నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పై అధికారులకు తెలిపాలని, అవి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పోలీసులు గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామంలో విధిగా పర్యటించాలని సూచించారు. పోలీసులు నీట్ టర్న్ అవుట్, వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని తెలిపారు. విధులను పారదర్శకంగా నిర్వహించాలని, ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించే విధంగా చేయాలని, వారికి పోలీసుల పట్ల నమ్మకం, భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. డయల్ 100 సేవల పట్ల వేగవంతంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సత్తయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



**- తక్షణఆర్థికసహాయం 5,000/- అందజేత**

**వెల్దండ సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు రేవెల్లి రాజు తండ్రి రేవల్లి సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి రేవెల్లి సత్తయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

## వీరన్నపేట మాజీ ఎంపీటీసీ పాపయ్య మృతి



**చేర్యాల సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** సీనియర్ కాంగ్రెస్ నేత ఆరేళ్ల పాపయ్య అనారోగ్యంతో మృతి మృతి చెందారు. ఆయన గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందించి ఎంతోమంది విద్యార్థులకు తీర్చిదిద్దారు. ఉద్యోగంలో ఉండగానే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని ప్రజాసేవకే వీరన్నపేట ఎంపీటీసీ గా పోటీ చేసి ప్రజల ఆదరణతో గెలుపొంది ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా ప్రజాసేవ చేశారు. పాపయ్య మృతి పట్ల తన పూర్వ విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించిన ఉప్పల వెంకటేష్



**వెల్దండ సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** తనను నమ్ముకున్న కార్యకర్త విజేష్ నాయక్‌ని ఆమనగల్ పోలీస్‌లు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడి యాలో పోస్టులు పెట్టాడని ఒక గిరిజన బిడ్డని అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమనగల్ బిఆర్ఎస్ ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షులు పత్యా నాయక్ మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కార్యకర్తకు అండగా నిలిచిన లితెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తనకి అండగా ఉన్నామని విడిపించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షులు పత్యా నాయక్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, వెంకటేష్,వరకుప్పల గణేష్, శంకర్,విక్రమ్, కిషోర్, నాగిళ్ల జగన్,జ్యోతయ్య, సొమ్లు, కటికల శేఖర్,దారమోని గణేష్,రమేష్ గౌడ్,శేఖర్,సతీష్,మహేష్ నేత,విమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు, పుస్తకాల కోసం తీర్మానాలు

**- మహబూబ్‌నగర్ గ్రంథాలయంలో సర్వసభ్య సమావేశం**



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో మల్లు నర్సింహ్మా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మహబూబ్‌నగర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా.. పలు తీర్మాణాలను ఆమోదించారు. అడ్డకల్ శాఖా గ్రంథాలయ భవనం కొత్తగా నిర్మా ణం చేపట్టాలని నిర్ణయించారు. భవన నిర్మాణానికి సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ టీఎస్ఈడబ్ల్యూఐడీసీ వారితో అంచనాలు తెప్పించుకొని సంచాల కులు పౌర గ్రంథాలయ శాఖ వారి నుండి పరిపాలన అనుమతి పొందిన తర్వాత నిర్మించాలని సూచించారు. అదేవిధంగా 2025-26వ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1.00 కోటి ఖర్చు చేసేందుకు ప్రతిపాదించారు. ఆన్ డిమాండ్ పుస్తకాల కొనుగోలు ఖర్చుకు రూ.3.60 లక్షలు, గ్రంథాలయాలకు ఫర్నీచర్‌కు రూ 3.00 లక్షలు, పౌర పఠన మందిరాలు (పబ్లిక్ రీడిరగ్ రూమ్స్) ఏర్పాటుకు రూ. 10.00 లక్షలు వంటి తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, జిల్లా గ్రంథాలయ పాలకవర్గ సభ్యులు డీపీఆర్వో, డీఈఓ పాల్గొన్నారు.

## రైతులు పండించిన వరి ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** 2025-26 -వానాకాలం సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లను అక్టోబర్ రెండో వారంలో ప్రారంభించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్‌లో నమోదు చేయాలని, అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు,పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**- ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు - ఆయుర్వేద శిబిరంలో 200 మందికి పైగా ఉచిత మందుల పంపిణీ**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** ధన్వంతరి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ఉచిత ఆయుర్వేద శిబిరంను మంగళవారం నాడు నిర్వహించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ సూపరిడెంట్ ఆర్థోపెడిక్ విభాగ అధిపతి డాక్టర్ వి.శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరంను ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల ఆరోగ్య వైద్య సేవలు ఈ జిల్లా వాసులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్, జనరల్, గైనకాలజీ ప్రసూతి సర్జరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆయుర్వేద శిబిరంలో జిల్లా లోని ప్రముఖ ఆయు ర్వేదిక్ ప్రభుత్వ వైద్యులు 200 మంది రోగులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా విలువైన మందులు పంపిణీ చేశారు. ఇందులో దీర్ఘ కాలిక రోగాలు, కీళ్ళ వాతం, రక్తపోటు, మధుమేహం,వంటి రోగాలకు మందులు పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ మాట్లాడుతూ వైద్య సేవలకు ఆది దేవుడు ధన్వంతరుడు అని అన్నారు. జిల్లాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నటువంటి ఆయుర్వేదిక్ 20, యునాని 8, హెూమియోపతి విభాగాలలో వైద్యులు డిస్పెన్సరి లో ప్రభుత్వ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా డాక్టర్స్,ఆయుష్ ఫార్మసిస్టులతో ప్రత్యేకంగా ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలి పారు. గ్రామీణ ,గిరిజన, పట్టణ ప్రజలు సోమ వారం నుండి శనివారం వరకు ఆయుష్ ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ గోపాల్ నాయక్, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సురేష్, డాక్టర్అజర్ అహ్మద్ , డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ షాబజ్ మాలిక్, ఆయుర్వేద ఫార్మసిస్ట్ లు పలుస మురళి కృష్ణ గౌడ్, వెంకట్ స్వామి,యోగా సాగర్, అంజలి, బాబా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బలోపేతానికి, అంగీకరించిన సీఎం

**- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ**
**- తీరనున్న అద్దె భవనాల ఇబ్బందులు**
**- వనపర్తి రాజగారి బంగ్లా (పాలిటెక్నిక్) అభివృద్ధికి పచ్చ జెండా**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 23 జనంసాక్షి** గతంలో కని విని ఎరుగని రీతిలో నేడు వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గం దినదినా భివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఈక్రమంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన, వనపర్తి లోని విద్యాసంస్థలన్నింటినికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, పాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాల అభివృద్ధి, పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణానికి, వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంత భవన నిర్మానం,తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణానికి, మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే జిఓలు జారీ కానున్నట్లు ఆయన తెలిపారు.

## రాంనగర్ అర్బన్ సెంటర్‌లో టి.బి.ముక్త్ భారత్ అభియాన్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** డిఎంహెచ్వో డాక్టర్.ఎస్. కె.సిద్ధప్ప,టి బి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.రాజు ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో యూ పి హెచ్ సి రాంనగర్ అర్బన్ సెంటర్‌లో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ టీబి హై రిస్క్ పాపులేషన్ కి స్క్రీనింగ్ నిర్వహించబడినదని, 60 సంవత్సరాల పైబడిన వారు,అండర్ వెయిట్ వారు,పొగ త్రాగువారు, మద్యపానం సేవించువారు,ఓల్డ్ టీబీ పేషెంట్స్, హై రిస్క్ ఏరియాలో ఉన్నవారికి, రక్తపోటు,షుగర్ వ్యాధి ఉన్నవారిని గుర్తించి, వారికి ఎక్సరే పరీక్షలు, టీబి స్ఫూటు, బిపి, ఇతర రక్త పరీక్షలు నిర్వర్తించడం జరిగినదనీ, క్షయ వ్యాధి స్క్రీనింగ్ లో ఐదు మంది వ్యక్తులను అనుమానిత క్షయ వ్యాధి గ్రస్తులుగా గుర్తించడం జరిగిందనీ ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, పిహెచ్ఎం, ఏఎన్ఎంలు రాము లమ్మ, సువర్ణ,లక్ష్మి, టిబి అలర్ట్ ఇండియా టీం డిపిసి వెంకటేశ్, ఎక్సరే కోఆర్డినేటర్ ఉదయ్, టీబి యూనిట్ కిరణ్ కుమార్,ఆశ కార్యకర్తలు శారదమ్మ,పద్మ, రమాబాయి,రాధ మంజుల,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడ్ గ్రామ నూతన పునరావాస కేంద్రాన్ని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో పునరవాస కేంద్రం లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, అందరూ కూడా వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని అనంతరం అధికారులతో మాట్లాడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అతి తొందరలో పునరావాస కేంద్రం ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో సమస్యలు పరిష్కరించాలని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, నాగన్న, పంచాయతీ కార్యదర్శి,విజయ్, పురుషోత్తం రెడ్డి, రంగన్న, రంగ రెడ్డి, అంపన్న, తిమ్మప్ప, నర్సింహులు, అధికారులు, గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు నాణ్యతతో అందించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 23 జనం సాక్షి**
వైద్య శాఖకు సంబంధించిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఎన్.ఐ.సి హాల్లో జిల్లా కలెక్టర్ వైద్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా ఇప్పటి వరకు ఎంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్పెషలిస్ట్ వైద్యులు ఎవరెవరు వచ్చారు అనే వివరాలను అడిగారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 10వేల పైచిలుకు వరకు పిల్లలు, మహిళలు ప్రత్యేక వైద్య పరీక్షలకు హాజరయ్యారని, రోజుకో స్పెషలిస్ట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరై వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి సమాధానం ఇచ్చారు. స్పెషలిస్ట్ డాక్టర్ వచ్చే ముందు రోజు ప్రజలకు సమాచారం ఇచ్చి వైద్య పరీక్షలను, సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. వనపర్తి హెల్త్ పోర్టల్‌లో రోగుల వివరాలు నిక్షిప్తం చేసి వారికి సంక్షిప్త సందేశం వెళ్ళే విధంగా వారి సరైన వాట్సప్ నెంబర్లు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు విధిగా ఆభా కార్డు రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం 63 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, డెంగ్యూ వచ్చిన ప్రాంతంలో ప్రత్యేక దృష్టి పెట్టి ఎంపీడీఓ, మున్సిపల్ అధికారుల సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ శాతం పెంచాలనీ అదేవిధంగా 5వ ఎ.ఎన్.సి. చెకప్ సైతం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు ఇమ్యూనైజేషన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, సమయానుసారం పిల్లలకు, గర్భిణులకు ఇవ్వాల్సిన రోగనిరోధక టీకాలు ఇచ్చే కార్యక్రమం సజావుగా నిర్వహించాలన్నారు. ఏ ఒక్క పిల్లలు వ్యాక్సినేషన్‌కు దూరం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు.వసతి గృహాల్లో చదువుకుంటున్న అమ్మాయిల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ విషయంలో ఆర్.బి.ఎస్.కే సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మధుమేహం వ్యాధి గ్రస్తులను ముందుగానే గుర్తించడానికి హెచ్.బి. 1(సి) పరీక్షలు అధిక సంఖ్యలో నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీనివాసులు, డిప్యూటీ డి.యం.హెచ్. ఒ డాక్టర్ శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రంగారావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చైతన్య, డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, డా. మంజుల, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో పని చేస్తూ మెరుగైన సేవలు అందించాలి

**- జోగులాంబ జోన్ 7 డిఐజి ఎల్ఎస్ చౌహాన్**



**నర్వ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
క్రమశిక్షణతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జోగులాంబ జోన్- 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని, వృత్తిపై నిబద్ధత కలిగి ఉండాలి, క్రమశిక్షణ, సమయ పాలన పాటించాలని జోగులాంబ జోన్ 7 డిఐజి ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట జిల్లాలోని నర్వ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి ఎల్ఎస్ చౌహాన్ పోలీస్ స్టేషన్లో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటడం జరిగింది. పోలీసు స్టేషన్లోని సిబ్బంది పనితీరు,రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత,ప్రజాసేవలపై విపులంగా సమీక్షించారు. కేసులలో దర్యాప్తు,నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, క్రైమ్ ప్రివెన్షన్ చర్యలపై అధికారులతో సమీక్షించి,పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఐజి పోలీసు సిబ్బంది నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసు కున్నారు. అక్రమ వ్యాపా రాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరి ంచాలని తెలిపారు. ఈ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య,సిఐలు రాజేందర్ రెడ్డి, రామ్ లాల్,ఎస్ ఐ రమేష్,అశోక్ బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు ఎంతో మేలు యన్నం భూపతి రెడ్డి

**వెల్దండ సెప్టెంబర్ 23 ( జనంసాక్షి ) :**
అనారోగ్యం పాలైన పేదల వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ తోడ్పాటును అందిస్తుందని వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ఉన్నత వైద్యం పొందేందుకు ఈ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి



గ్రామానికి చెందిన గుండాల వెంకటేష్ అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల చెక్కును బాధితునికి భూపతిరెడ్డి అందజేశారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కృపానందం గడుసు పెంటయ్య గజిని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామపంచాయతీలు

**- మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శంకరయ్య గౌడ్**



**చారకొండ, సెప్టెంబర్ 23(జనం సాక్షి)**
మండల కేంద్రమైన చారకొండ గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో గ్రామాల అభివృద్ధి నిలిచిపోయింది. గత 20 నెలలుగా పంచాయతీ కార్యదర్శులు వారి సొంత ఖర్చులతో అర కొరగా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించారు. ప్రభుత్వం నుండి ఇప్పటికి నిధులు విడుదల కాకపోవడంతో వారు కూడా చేతు లెత్తేశారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులు నిలిచి పోవడంతో మంచినీటి బోర్లు చెడిపోవడంతో, వీధి దీపాలు ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేశమోని శంకరయ్య గౌడ్ రెండు లక్షల 30000 తో మంచినీటి బోర్లు, వీధి దీపాలను బాగు చేయించారు. మండల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని చేసిన సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బిల్లులు విడుదల చేసినప్పుడు బిల్లులు చెల్లిస్తామని పంచాయతీ కార్యదర్శి గణేష్ తెలిపారు.

## కరెంటు తీగలను దొంగతనం చేస్తున్న వ్యక్తులను వెంటనే పట్టుకుంటాం : ఎస్సై కే రాణి

**వీపనగండ్ల, సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన రైతుల మోటర్ల కరెంటు తీగలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేస్తున్నట్లు రైతుల నుండి ఫిర్యాదులు అందినట్లు స్థానిక ఎస్సై కే రాణి తెలిపారు. సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన రాంబాబు గౌడ్, సింగరాజుల రాంబాబు, మండల వెంకటయ్య, బిచ్చన్న, జుర్రు శేఖర్, ఆవుల వెంకటయ్య, ఆవుల రామచంద్రయ్య, జొల్లు పెద్దబాబు రైతులకు చెందిన మోటర్ కరెంటు తీగలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నారు. త్వరలోనే దొంగలను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నేడు ప్రభుత్వ వైఫల్యంపై బిఆర్ఎస్ ధర్నా

**కృష్ణ, సెప్టెంబర్ (జనం సాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు,రైతు బీమా,రైతు బోనస్, రైతులకు యూరియా, అందించడంలో పూర్తిగా విఫలం అయినందున ఈనెల 24 న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉదయం 10: 00 గంటలకు కృష్ణ మండలం గుడేబల్లూర్ పరిధి లోని టైరోడ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు శివరాజ్ పాటిల్, నాయకుడు మోనేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నా లాబ్బంబంధిత గ్రామ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పెద్దలు,పార్టీ ప్రజాప్రతినిధులు, రైతులు విజయవంతం చేయాలని కోరారు.

## నేడు వెల్దండ మండలంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన

**వెల్దండ సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :**
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెల్దండ మండలంలోని పల్లు తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి - ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్‌ను సందర్శించనున్నారు.

